జీపీ భవనం, ఆరోగ్య కేంద్రం ప్రారంభం

మెన్నిపాడులో జీపీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా

ఉండవెల్లి, జనవరి 29: మండలంలోని మెన్నిపాడులో నూతనంగా నిర్మించిన జీపీ భవనాన్ని ఎమ్మెల్యే విజయు డు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, స ర్పంచ్ బజా రన్నతో కలిసి సోమవారం ప్రారంభించారు. అనంతరం బొంకూరులో పీహెచ్‌సీ, పాఠశాల గదులను సర్పంచ్ శ్రీలతతో కలిసి ప్రారంభించారు. గ్రామస్తులు, కార్య కర్తలతో సమస్యలపై కాసేపు ముచ్చటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ విజయమ్మ, ఉపసర్పంచ్ భీమన్న, భాస్కర్ రెడ్డి, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గిరిజనుల స్వరాజ్య కల నెరవేరింది: జెడ్పీ చైర్మన్

మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

వనపర్తి, జనవరి 29 : గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేలా కేసీఆర్ ప్రభుత్వం తండాలను వారే పరిపాలించే అవకాశం కల్పించిందని జెడ్పీ చైర్మన్ లోక నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని దత్తాయిపల్లి పెద్దతండా, రాజపేట పెద్దతం డాల్లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలను ఆ గ్రామ సర్పంచులతో కలిసి జెడ్పీ చైర్మన్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు తండాల్లో గిరిజనులు బతుకదెరువు కోసం పట్టణాలకు వలస వెళ్లే వారని, ఇప్పుడు తండాలు జనంతో కళ కళలాడుతున్నాయన్నారు. వీటిన్నింటికీ కారణం కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. గిరిజనుల పిల్లల చదువు కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశారన్నారు. ఇంకా అనేక వసతులను కల్పించారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జయరాంనాయక్, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

కొండారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, జనవరి 29 : మండలంలోని మిరాసిపల్లి గ్రామానికి చెందిన మండల రైతు కోఆర్డినేటర్ గిన్నె కొండారెడ్డి ఇటీవలే కంటి శస్త్ర చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అతడి వ్యవసాయ క్షేత్రం వద్దకు వెళ్లి కొండారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గోపాల్‌నాయక్, కృష్ణయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మరమ్మతు పనులు పూర్తి చేయాలి

- విద్యుత్‌శాఖ ఎస్ఈ భాస్కర్

అయిజ, జనవరి 29: పట్టణంలోని పలు కాలనీల్లో చేపడుతున్న మరమ్మతు పనులు వేగంగా పూర్తిచేసి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ భాస్కర్ సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి విద్యుత్ సమస్యలను అధికారులు, స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఐరన్ స్తంభాలను తొలగించి, సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, మడ్డిగుంత కాలనీలోని ట్రాన్స్‌ఫార్మర్‌ను పూర్తిగా తొలగించి, కాంక్రీట్ పిల్లర్లపై ఏర్పాటు చేయాలన్నారు. భరత్‌నగర్‌లో లోవోల్టేజీ కారణంగా ప్రజల ఇబ్బందులను గ్రహించి కొత్తలైన్ ఏర్పాటు చేయాలని ఏడీఈ, ఏఈని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఈ గోవిందు, ఏఈ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ దేవన్న, కౌన్సిలర్ షేక్షావలి, ఆచారి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం @ రూ. 24లక్షలు

మల్దకల్, జనవరి 29 : ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు గత డిసెంబర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కానుకలు సమర్పించేందుకు హుండీలను ఏర్పాటు చేశారు. సోమవారం స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరమ్మ, ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఆలయ హుండీలను లెక్కించారు. రూ. 24,77,139 ఆదాయం సమకూరిందని గతేడాది బ్రహ్మోత్సవాల కంటే ఈ ఏడాది రూ.3లక్షల అధిక ఆదాయం వచ్చిందన్నారు. అలాగే చింతలముని రంగస్వామి ఆలయ హుండీని లెక్కిస్తే రూ.1,08,850 ఆదాయం వచ్చిందన్నారు. జిల్లా కేంద్రం నుంచి సత్యసాయి సేవాబృందం, ఎస్వీఎస్ సేవా బృందం, భ్రమరాంబికా దేవి సేవా బృందం, గురు సేవా బృందం మహిళా సభ్యులు 150 మంది పాల్గొన్నారు. కార్యక్రమంలో బాబురావు, చంద్రశేఖర్ రావు, వీరారెడ్డి, అభిలాష్, గద్వాల వీరన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కేజీబీవీలో వాయిస్ ఫర్ గర్ల్స్

ధరూరు, జనవరి 29 : మండల కేంద్రంలోని కేజీబీవీలో దిశ కార్యక్రమంలో భాగంగా వాయిస్ ఫర్ గర్ల్స్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్‌వో యాదమ్మ సోమవారం తెలిపారు. పదిరోజులపాటు జరిగే శిబిరంలో విద్యార్థినులకు మానసిక స్థైర్యం పెంపొందించుకోవడం, అత్యవసర విషయాలపై అవగాహన పెంచుకోవడం వంటి అంశాలపై కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★ అప్పన్నపల్లి ఫోర్డ్ షోరూం వెనకాల మెయిన్ రోడ్డుకు దగ్గర్లో 30 ఫీట్ రోడ్డు గల ఈస్ట్ 100 గజాలు మరియు వెస్ట్ ఫేస్ 165 గజాలు, 180 గజాలు కొత్త ఇండ్లు అమ్మకానికి కలవు. సంప్ర: 99492 07569, 95428 99989.
NT-MBNR

WANTED
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-AII

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

'ప్రజావాణి' ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- ప్రజావాణి కార్యక్రమానికి 60 ఫిర్యాదులు

వనపర్తి, జనవరి 29: ప్రజావాణికి వచ్చిన దరఖాస్తుల్లో పరిష్కారం కాని వాటిని తన దృష్టికి తీసుకురావాలని అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావులతో కలిసి బాధితుల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, దాని పత్రాన్ని ఫిర్యాదుదారుడు, మరో కాపీని కలెక్టర్ కార్యాలయానికి పంపించాల్సిందిగా ఆదేశించారు. ప్రజావాణికి 60 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

ఎదిగే చిన్నారుల్లో నులిపురుగుల వల్ల రక్తహీనత వచ్చే ప్రమాదం ఉందని, నివారణ చర్యల్లో భాగంగా అల్బెండజోల్ మాత్రలను చిన్నారులకు వేయించాలని వైద్యాధికారులకు కలెక్టర్ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఫిబ్రవరి 12వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రను వేయించాలన్నారు. 1 నుంచి 5ఏండ్లలోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా, 6 నుంచి 19 ఏండ్ల వయస్సు వారికి పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్, గురుకుల, కేజీబీవీల్లో దగ్గర ఉండి మింగించాలన్నారు. ఒకవేళ ఫిబ్రవరి 12న మాత్ర తీసుకోని వారికి 19వతేదీన తప్పక వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావు, ఆర్డీవో పద్మావతి, డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్, డాక్టర్ రవిశంకర్, అధికారులు పాల్గొన్నారు.

జీవహింస చేయరాదు

నోరులేని జీవాలను ఆప్యాయతగా చూడాలని, జీవహింస నివారణను ప్రతిపౌరుడు బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. సోమవారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ చేతుల మీదుగా జంతుహింస నివారణ వాల్‌పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. శాఖ అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ సూచించారు. సోమవారం ఐడీవోసీలో నిర్వహించిన రోడ్డు భద్రతా నియమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రోడ్డు భద్రతకు సంబంధించిన పలు కీలక విషయాలపై మాట్లాడారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతిఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకొని రావాలని సూచించారు. హెల్మెట్ లేకుండా వచ్చేవారికి వారం రోజులు మినహాయింపు ఉంటుందని, తర్వాత జరిమానా విధించనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతి రావు, ఆర్డీవో పద్మావతి, అధికారులు పాల్గొన్నారు.

బాధితులకు పరిహారం అందించాలి

పట్టణంలోని పాత కలెక్టరేట్ రోడ్డులో జరిగిన వెడల్పులో నష్టపోయిన బాధితులు కౌన్సిలర్ మంజుల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రోడ్డు వెడల్పులో భాగంగా దాదాపు 50మంది ఉన్నారని, అధిక మొత్తంలో సుమారు రూ.40లక్షల విలువైన ఆస్తి నష్టపోయినట్లు తెలిపారు. నష్టపోయిన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని వినతిలో పేర్కొన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెన్నరాములు, వెంకటేశ్, గోపాల్ యాదవ్, రోడ్డు వెడల్పు బాధితులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో బాధితుల నుంచి ఫిర్యాదులనుస్వీకరిస్తున్న వనపర్తికలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

పూర్తి సంరక్షణలో ఎన్నికల సామగ్రి

ఎన్నికల నిర్వహణకు వినియోగిస్తున్న ఈవీఎంలు అత్యంత సురక్షితంతోపాటు కచ్చితత్వంతో కూడుకున్నవని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో రూం నెంబర్ 10లో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల ప్రదర్శనను అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, తిరుపతిరావు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు నమూనా ఓటును వినియోగించి తాము వేసిన అభ్యర్థికే ఓటు పడిందా లేదా అని నిర్ధారించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశంలో ఎన్నికల నిర్వహణకు వినియోగిస్తున్న ఈవీఎంలకు ఎలాంటి డివైజ్‌తో కానీ నెట్‌వర్క్‌తో కానీ అనుసంధానం చేసేందుకు వీలు లేదన్నారు. ఓటరు తమ ఓటును ఏ గుర్తుపై నొక్కుతారో అదే గుర్తుకు ఓటు నమోదవుతుందన్నారు. నేటి నుంచి కలెక్టరేట్‌లో రూమ్ నెంబర్ 10లో ఈవీఎం, వీవీ ప్యాట్‌ల ప్రదర్శన ఉంటుందన్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు ఎవరైనా సరే ప్రదర్శనా కేంద్రంలో నమూనా ఓటింగ్ ను వేసి పనితీరును పరిశీలించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గట్టుయాదవ్, ప్రవీణ్, పరమేశ్వర్, రమేశ్, రహీమ్, ఎల్లస్వామి పాల్గొన్నారు.

బాల్యవివాహాలు నేరం

- జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల అర్బన్, జనవరి 29 : బాల్యవావాహాలు చేయడం చట్టరీత్యా నేరమని కలెక్టర్ సంతోష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎంవీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో (వద్దు మాకు పెళ్లి, బడికే పోతాం మేం) అనే పోస్టర్‌ను సోమవారం అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే వారి తల్లిదండ్రులు, వారికి సహకరించినా, ప్రోత్సహించినా, పెండ్లి చేసుకున్న వరుడు శిక్షకు అర్హులన్నారు. కార్యక్రమంలో డీపీఆర్‌వో చెన్నమ్మ, జిల్లా బాలల సంరక్షణ అధికారి నర్సింహ, ఎంవీ ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ సాయికుమార్, కిరణ్ తదితరులు ఉన్నారు.

పోస్టర్‌నుఆవిష్కరిస్తున్న జోగులాంబ గద్వాలకలెక్టర్ సంతోష్

ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి

గద్వాల రూరల్, జనవరి 29 : ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వెంటనే పరిష్కరించేందుకు తాసీల్దార్లు,అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణికి సంబంధించి 5, భూ సమస్యలపై 45, ఆసరా పింఛన్లు 3, ఇతర సమస్యలకు సంబంధించి 21, మొత్తం 74 దరఖాస్తులు వచ్చాయన్నారు. పది రోజుల్లో సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహన్, శ్రీనివాసులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైలుకిందపడి యువకుడిఆ త్మహత్య

రాజోలి, జనవరి 29: రైలుకిందపడి యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటుచేసుకున్నది. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని తుమ్మలపల్లెకు చెందిన శ్రవణ్‌కుమార్ రెడ్డి(25) హైదరాబాద్‌లోని ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ఫైనలియర్ చదువుతున్నాడు. సంక్రాంతి పండగ సెలవులకు స్వగ్రామానికి వచ్చి ఆదివారం తిరిగి కళాశాలకు బయలుదేరాడు. సాయంత్రం 5:40గంటలకు వనపర్తి రోడ్ వద్ద వెళ్తున్నానని ఫోన్‌లో తండ్రికి చెప్పాడు. రాత్రి సికింద్రాబాద్ రైల్వేపోలీసులు రైలులో రెండుబ్యాగులు అనుమానాస్పదంగా ఉండడాన్ని గమనించారు. అందులో ఉన్న అడ్రస్ ఆధారంగా ఇంటికి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. కుటుంబీకులు రాత్రి నుంచి ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో హాస్టల్‌లో స్నేహితులను సంప్రదించారు. తాను రావడం గంట ఆలస్యమవుతుంది. భోజనం తీసి ఉంచమని తెలిపాడని స్నేహితులు తెలియజేశారు. అంతలోనే మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్ పట్టాలపై శవంగా కనిపించాడని తెలిపారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదని, కుటుంబీకులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి..

మదనాపురం, జనవరి 29: ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండలంలోని తిరుమలాయపల్లిలో చోటుచేసుకున్నది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ కథనం ప్రకారం.. వనపర్తి జిల్లా కేంద్రం పాతబజారులో నివాసముంటున్నబాలయ్య(47) కూలిపనులు చేసుకుంటుండేవాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో జీవితంపై విరక్తి చెంది గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య యాదమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు.

ఉరేసుకొని యువకుడు..

గోపాల్‌పేట, జనవరి 29 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఓ యువకుడు హైదరాబాద్‌లోని వనస్థలిపురంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై వెంకటేశ్వర్లు కథనం మేరకు.. గ్రామానికి చెందిన పానుగంటి చెన్నయ్య కుటుంబంతో కలిసి హైదరాబాద్ వనస్థలిపురం శ్రీనివాసాపురంలో నివాసం ఉంటున్నాడు. అతడి పెద్ద కుమారుడు పానుగంటి సాయి కృష్ణ (23) అక్కడే ఉంటూ పేంటర్‌గా పని చేస్తున్నాడు. తాగుడుకు బానిసై నిత్యం తాగి ఇంటికి వస్తుండడంతో తండ్రి అతడిని పలుమార్లు మందలించాడు. దీంతో మనస్తాపానికి గురైన సాయి కృష్ణ ఆదివారం రాత్రి బాత్‌రూంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సోమవారం మృతదేహాన్ని గ్రామానికి తీసుకువచ్చారు. మృతుడి తండ్రి చెన్నయ్య ఫిర్యాదు మేరకు గోపాల్‌పేట పోలీస్‌స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు పంచనామా నిర్వహించారు. వనపర్తి ప్రభుత్వ దవాఖానలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. తదుపరి దర్యాప్తు కోసం ఈ కేసుకు సంబంధించిన రిపోర్టును వనస్థలిపురం పోలీస్‌స్టేషన్‌కు పంపినట్లు తెలిపారు.

క్రీడాకారులనుప రిచయంచేసు కుంటున్నఎస్పీ

క్రీడలతో మానసికోల్లాసం

- వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, జనవరి 29 : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాక స్నేహభావాన్ని పెంచుతాయని ఎస్పీ రక్షితామూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, 100, 200 మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్, గేమ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ పోటీలను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోటీల్లో క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ప్రతిభను కనబర్చాలన్నారు. క్రీడలతో యువత మానసికంగా , శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణతో పాటు ప్రతి రోజూ దినచర్యలో వ్యాయామం, క్రీడలు ఆడడం అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్టాఫ్ నర్సులుగా యువతుల ఎంపిక

కొత్తకోట, జనవరి 29 : కేసీఆర్ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన స్టాఫ్ నర్సు అర్హత పరీక్ష ఫలితాలు ఆదివారం వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా 6,956మంది ఎంపిక కాగా అందులో జిల్లాలో 99 మంది ఎంపికైనట్లు వైద్యాధికారులు తెలిపారు. పట్టణానికి చెందిన 14వ వార్డు దళిత కాలనీకి చెందిన పది మంది యువతులు కల్యాణి, శ్రావణి, మౌనిక, దీప్తి, కవిత, సరిత, అమల, కీర్తి, మేర్సి, సలోమిలు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పద్మ అయ్యన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు.అందులో అమల, దీప్తి అక్కాచెల్లెల్లు ఎంపికయ్యారు.

మానవపాడు మండలంలో..

మానవపాడు, జనవరి 29: తెలంగాణలో 7,094 స్టాఫ్‌నర్సు ఉద్యోగాలకు నిర్వహించిన పరీక్షా ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో మానవపాడు మండలానికి చెందిన తొమ్మిది మంది స్టాఫ్‌నర్సుగా ఉద్యోగాలు సాధించారు. మానవపాడుకు చెందిన సాధిక్, ముర్తజా, శిరీష, రాధ, జల్లాపురం గ్రామానికి చెందిన శ్రీకాంత్, తారామణి, చండూర్‌కు చెందిన ప్రశాంత, అమరవాయికి చెందిన రాజ్యలక్ష్మి, బోరవెల్లికి చెందిన ఈర్లదిన్నె ప్రియాంక కొలువులు సాధించారు.

నేడు డయల్ యువర్ డీఎం

వనపర్తి టౌన్, జనవరి 29 : జిల్లాలోని ప్రయాణికుల నుంచి సమస్యలు, సూచనలు, సలహాలను స్వీకరించేందుకు మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు 7382826289 నెంబర్‌కు ఫోన్ చేసి సూచనలు, సలహాలు, ఫిర్యాదులను తెలపాలని డీఎం సూచించారు.

సమస్యలు నిర్భయంగా తెలపాలి

- అదనపు ఎస్పీ రవి

గద్వాల అర్బన్, జనవరి 29 : బాధితులు తమ సమస్యలను నిర్భయంగా పోలీసులకు తెలియచేసి సమస్యను పరిష్కరించుకోవాలని అదనపు ఎస్పీ రవి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతల నుంచి వచ్చిన వారి నుంచి 8 ఫిర్యాదులను అదనపు ఎస్పీ స్వీకరించారు.

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- నోడల్ అధికారి ఈశ్వరాచారి

పెద్దమందడి, జనవరి 29: త్వరలో జరుగనున్న పదో తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతి పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని నోడల్ అధికారి ఈశ్వరాచారి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల హెచ్ఎంలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ హెచ్ఎం మంజుల, గోపీనాథ్, పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

పెబ్బేరు, జనవరి 29: చౌడేశ్వరి జాతరను పురస్కరించుకొని పెబ్బేరు మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. స్థానిక జూరాల క్యాంపు కాలనీలోని మున్సిపల్ క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన కబడ్డీ, వాలీబాల్ పోటీలను చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్ చైర్మన్ కర్రెస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మైదానంలో మొదటిసారి పాలకవర్గం ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు స్నేహపూర్వక వాతావరణంలో పోటీల్లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పార్వతి, పద్మ, సుమతి, ఎల్లారెడ్డి, గోపీబాబు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ

కొత్తకోట, జనవరి 29 : హైదరాబాద్‌లో ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రెండో అంతర్జాతీయ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీల్లో కొత్తకోట పట్టణానికి చెందిన గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే క్లబ్ విద్యార్థులు ప్రతిభను చాటినట్లు క్లబ్ ఫౌండర్ నబీ తెలిపారు.ఈ పోటీల్లో వివిధ రాష్ట్రాల నుంచి 3800మంది పాల్గొనగా గాడ్స్ ఆన్ వారియర్స్ కరాటే క్లబ్‌కు చెందిన 30మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించడమే కాకుండా చాంఫియన్‌షిప్‌ను సాధించినట్లు తెలిపారు. కటాస్ విభాగంలో అండర్-6లో సాజద్ అలీ, ఆయన్‌రెడ్డి వెండి పతకాలు, అండర్-10 విభాగంలో లోకేశ్, అక్షిత, అశ్విని, ముషారఫ్, వేణుప్రసాద్ బంగారు పతకాలు, అండర్-12 విభాగంలో వైశ్విత్ తేజ్, వేణు, నవ్యనందన్, భానుప్రకాశ్, విజయ్‌కుమార్‌తో పాటు వివిధ విభాగాల్లో సత్తా చాటారు.

అల్బెండజోల్ మాత్రలు వేయించాలి

ఆత్మకూరు, జనవరి 29: 1నుంచి 19ఏండ్లలోపు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు వేయనున్నట్లు వైద్యాధికారి శరత్ చెప్పారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలోఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల, కళాశాలల్లో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌సింగ్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో సురేశ్‌కుమార్, సూపర్‌వైజర్ సామ్రాజ్యలక్ష్మి, జీహెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇసుక డంపులు సీజ్

రాజోళి, జనవరి 29: రాజోళి మండల కేంద్రంలో ఎంతమంది అధికారులు మారినా ఇసుక అక్రమ రవాణాకు మాత్రం చెక్ పడలేదు. మనఊరు-మనబడిలో భాగంగా అభివృద్ధి పనులకు జిల్లా అధికారులు ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వడంతో అక్రమార్కులు అదనుగా భావించి అనుమతి పత్రాలు పట్టుకొని వారికకావాల్సిన చోట డంపులు తయారు చేసుకుని రాత్రికిరాత్రే మినీ టిప్పర్లతో అధిక ధరలకు తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం ఏమీ తెలియనట్లు వ్యవరిస్తూ ప్రభుత్వ ఖాజానాకు గండి కొడుతున్నారని ప్రజలు గుసగుసమంటున్నారు. గతంలో ఇలాగే సీజ్ చేసిన డంపులను రాత్రికిరాత్రే మాయం చేస్తే స్థానిక ప్రజలు జిల్లా అధికారులకు సమాచారం అందించినా ప్రయోజనం లేకపోయింది. స్థానికులు ఇసుక అక్రమ రవాణాపై అధికారులకు సమాచారం అందించిన వెంటనే ఇసుకాసురులు సంబంధిత వ్యక్తులపై దాడులకు సైతం వెనకాడడంలేదు. సోమవారం స్థానికుల సమాచారం మేరకు రాజోళి మండల కేంద్రంలో రెవెన్యూ అధికారులకు 24ట్రిప్పుల ఇసుక డంపులను గుర్తించి సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీనివాసులు తెలిపారు.

కర్ణాటక మద్యం పటివేత

ఉండవెల్లి, జనవరి 29: కర్ణాటకలోని రాయిచూర్ నుంచి అక్రమంగా తరలిస్తున్న 55కాటన్ల మద్యాన్ని తెలంగాణ మీదుగా ఏపీలోని కర్నూల్‌కు తరలిస్తుండగా.. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారి బానోతుపటేల్‌నాయక్ పట్టుకున్న ఘటన సోమవారం చోటుచేసుకున్నది. ఉండవెల్లి ఎక్సైజ్ ఎస్సై హరికృష్ణ కథనం ప్రకారం.. ఉండవెల్లి మండలం బొంకూరుకు చెందిన వడ్డే రమేశ్, వడ్డె ప్రతాప్ కర్ణాటకలోని రాయిచూర్ నుంచి 55కాటన్ల మద్యాన్ని కారులో పుల్లూరు టోల్‌గేట్ మీదుగా ఏపీకి తరలిస్తున్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ అధికారులు వాహనాన్ని తనిఖీ చేయగా 55కార్టన్ల టెట్రా 90ఎంఎల్ ప్యాకేట్లు ఉన్నట్లు గుర్తించారు. మద్యం కార్టన్లతోపాటు కారును సీజ్ చేసి వడ్డె రమేశ్, వడ్డెప్రతాప్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. కాగా.. వడ్డె ప్రతాప్ పరారీలో ఉన్నాడు.

పోలోనివాగు బ్రిడ్జి పనులు షురూ..

అయిజ, జనవరి 29: పట్టణానికి సమీపంలోని పోలోనివాగుపై బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ.2.30కోట్లతో వంతెన పనులు చేపట్టేందుకు గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. మేడికొండ, పులికల్, నాగల్‌దిన్నె, ఎమ్మిగనూర్, ఆదోని, బళ్లారి ప్రాంతాలకు నిత్యం అధిక సంఖ్యలో రద్దీగా రహదారి మారింది. ప్రస్తుతం పోలోనివాగుపై ఉన్న శ్లాబ్ కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడం, వానకాలంలో శ్లాబ్ కల్వర్టుపై వరద పొంగి ప్రవహిస్తే కొన్ని గంటలపాటు రాకపోలకు అంతరాయం కలుగుతుండడంతో వంతెన పనులు చేపడుతున్నారు. ప్రస్తుతం బ్రిడ్జి పనులు చేపట్టేందుకు వీలుగా డైవర్షన్ రోడ్డుకు శ్రీకారం చుట్టారు. త్వరలోనే బ్రిడ్జి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఏఈ మహేశ్ తెలిపారు.

స్నేహభావంతో గ్రామాలనుఅభి వృద్ధిచేసు కోవాలి

వీపనగండ్ల, జనవరి 29 : పదవులు, పార్టీలకతీతంగా స్నేహభావంగా సంబంధిత అధికారుల సేవలను వినియోగించుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎంపీపీ కమలేశ్వర్ రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సర్వసభ్య సమావేశంలో పలు అభివృద్ధి సమస్యలపై చర్చించారు. ఈ నెల చివరి నాటికి సర్పంచుల పదవీ కాలం ముగుస్తుండడంతో అసంపూర్తిగా మిగిలిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించే విధంగా ప్రభుత్వం సహకరించాలని కోరారు. అనంతరం సర్పంచులను సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాధురి, సింగిల్‌విండో చైర్మన్ రామన్‌గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండీ మౌలానాబీ, ఎంపీడీవో కతలప్ప, తాసీల్దార్ వరలక్ష్మి, ఏవో ఢాకేశ్వర్ గౌడ్, ఎంఈవో లక్ష్మణ్ నాయక్, సర్పంచులు, ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉప సర్పంచుల బాధ్యత కీలకం

మదనాపురం, జనవరి 29 : బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన సర్పంచులకు ఉప సర్పంచులు అన్ని విధాలుగా సహకరించి కీలకంగా వ్యవహరించారని జెడ్పీటీసీ కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన ఉప సర్పంచులను శాలువా, పూలమాలతో సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకట్ నారాయణ, గ్రామాధ్యక్షుడు బాలకృష్ణ, సర్పంచులు, ఉప సర్పంచులు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కురుమూర్తి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మదనాపురంలో ఉప సర్పంచులను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు